ఆంధ్రభూమి వివిధధాన్యసంపుటి

శనివారం 14-1-1967

రాష్ట్రానికి తెలుగు భాషా సంస్థ

ఎట్టకేలకైతే నేమి 60 సంవత్సరములరాష్ట్రోద్యమచరిత్ర14సంవత్సరాలరాష్ట్రముపర్వరచుకొన్నచరిత్రత్రరు తాత అతి ప్రయాసపడి. యెన్నో అడ్డంకులను అధిగమించి మన తెలుగును "రాష్ట్ర అధికార భాష" అన్నాము.

రాష్ట్రోద్యమము అంటె ఆ విషయాల జోలికిపోకుండా, భాషోద్యమమే వని తెలుసుకుంటే. లేక ఒప్పుకుంటే ఇది సాధించటానికి సుమారు 75సంవత్సరాల సుదీర్ఘ కాలము ఆంధ్రరాష్ట్రము భాషా రాష్ట్రముగా ఏర్పడడానికి పట్టిందన్న మాట. ఇది మన ఆంధ్రరాష్ట్ర ఉద్యమము యొక్క స్వరూపము. కనీసము ఇంత కాలమునకన్న ఈ రాష్ట్రానికి. ఈ భాషకు క్రమముగా ఒక రూపము ఒక శోభ గూర్చడానికి ప్రభుత్వము పెద్దలు పూనుకుంటున్నారు అంటె విని అందుకుగాను మన మందరము దీని వృద్ధి కొరకై తగు ప్రయత్నము చేసి మన తోడ్పాటును అందివ్వవలసివుంటుంది మనవి చేస్తున్నాను.

మన ప్రయత్నము ఏ విధముగా చేయాలి? ఆప్రయత్నము దేనినను సరించి వుండాలి? అని కొన్ని ప్రశ్నలు యీ విషయమై మనను వెన్నాడుతున్నవి స్థూలముగా చెప్పాలంటే ఇది మన భాషా సంస్కృతిని ఒక వంక నిలుపుకుంటూ మరొకవైపు దీనిని పూర్వ వికాసమునకు తిరికొని పోవలసి వుంటుందని అంటున్నాము ఇందుకు గాను జరిగినదేమిటి?

తెలుగుకు రాష్ట్రము అంటూ ఏర్పడిన తరువాత ప్రభుత్వము భాషా సంస్కృతి విషయముల కోసమని ఈ పత్రికే సాహిత్య లలితకళల ఎకాడమీ ఏకు ఏర్పాటు చేసి అవి ఆశయసాధనకు తోడ్పడువట్లు చేసింది. ఆ ఎకాడమీలు తమకున్న పాధన సంపత్తి ననుసరించి ఉంతశాలము నుండి అయటికి రానట్టి కొన్ని పూర్వ కావ్యాల ప్రచురణను దేవట్టి వెలుగులోనికి తేవటానికి పూనుకొన్నది. మరికొన్ని కావ్యాలను ప్రమాణ బద్ధముగా వుండునట్లు చేసి ప్రచురిస్తున్నది. వీరి రచయితలకు వృద్ధాప్యమున వున్న కళాకారులకు పారితోషికములను నొసంగుతున్నది పదకోశములను తయారు చేస్తున్నది. ఇది అంతా దాని పరిధిలో నిర్ణయించుకున్న ప్రకారము పాగే వ్యవహారము. ఇది అంతా ఒక యెత్తు ఈ కార్యక్రమాలన్నిటిని సాహితీ పరులను ఆనందింప జేయగలిగి భాషా వ్యాప్తిని గలిగించడము ఒక ఎత్తు.

ఈ చేస్తున్న పని ఈ ఆశయాన్ని పాఫల్యము చేయకలిగినట్టున్నదా? అన్నది కొందరికి అభిప్రాయ భేదముగా నున్నది. సాహిత్య అకాడమీ తాను పదే పదే ఈవరకే ప్రకటింపబడిన కావ్యాలను తాను మళ్ళీ అమిత వ్యయముచేసి ప్రకటించడములో జరిగే భాషా కృషి ఏమిటా అన్నది? ఆ సంస్థ ఎర్పడినప్పటి నుంచి దానిని అంటుపెట్టుకొని కొత్తమార్పులుదానియకుండా వుంటున్నదని విమర్శకూడ వచ్చినది. ఈవిధముగా ప్రభుత్వ సహాయమున్న భాషాసంస్థల కృషిసంకుచితపడి మూలబడే ప్రమాదము దానిని వెంటాడుతూయుంది

రాష్ట్ర ప్రభుత్వము ఈదశలో మరి శాస్త్ర ముందుకువచ్చి–

1. విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాంతీయ భాషాబోధన ఏర్పాటుకావించుటానికి

2. పరిపాలన వ్యవహారాలు తెలుగులోనే జరపడానికి.

3. పరిశోధనలుగావించి పాత్యగ్రంథములు ప్రకటించటమునకు

4. భాషాబోధనకుగాను ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వటమునకు.

5. మూడు విశ్వవిద్యాలయముల సహకారంతో తెలుగును ఒక అధునాతన ప్రమాణీకృత వ్యవహారిక భాషను చేయటమునకు పూనుకొని అందుకుగాను "తెలుగుభాషా సంస్థ" అనుఒక సంస్థను ఏర్పాటు చేసినట్లు. ఇందుకుగాను 4వ ప్రణాళికలో 20 లక్షలు కేటాయించినట్లు ఇటీవల ప్రకటించారు

ఈసంస్థ ఇప్పటికేనడుస్తున్న కేంద్రీయ ఆంగ్లవిద్యాసంస్థ సమాంతరాయంగుండదని తెలుపుతున్నారు. ఇది అందరిలందరికి శుభసూచకమైన విషయమే. ఏలనన రాష్ట్రముకోసము 70 సం॥ కాలము ఎలాగూ పట్టినది. ఈనాటికైనా భాషాసమగ్ర వికాసానికి–దీనిని పోరాడాచడటానికి ఇదిచేతులారా వ్రాయటమునకు. కొత్తరూపమును క్రొత్తపరిణామమును కలుగబోతున్నదంటె ఎవరిన సంతోషముకలుగదు?

ఈవిధముగా జరిగినకాలాన్ని పేర్కొటములో ఎవరినీ నిందించటము కాదు ఉద్దేశ్యము. ఇంతకంటె బలత్తరమైన సమ్యనలు ఉన్నాయని అంతాభావించారని చెప్పవలసివుంటుంది అదిగాకున్న మనమందరము కూడా పారమార్థకులమే కాబట్టి జరిగిన విషయములు తడుముకోకుండ చర్చనీయాంశమున కొచ్చి భాషాసంస్కృతి విషయములందు ప్రజలు ప్రభుత్వము కలిసిచేయవలసినది ఏమువుంటుందో ఆలోచిద్దాము.

భాషా–చిక్కులు–సుఖాలు–సమ్యలు

నన్నయకు మొదలుకొని మనకు పూర్వకవులు అపారమైన తెలుగుపాహిత్యాన్ని ప్రసాదించిపోయినారు ఆ సంపత్తి అపూర్వము. అమూల్యమైనట్టిది తర్వూర్వముకూడ తెలుగు భాషా–సంస్కృతి తక్కువైనట్టిది ఏమీకాదు కాని ఎప్పుడువీదో ఒకలింకకు భాషవల్ల తెలుగు మరియు దానిసంస్కృతి దెబ్బతింటూ వస్తున్నది ఇక్కడ భాషదానితో ముడిపడియున్న సంస్కృతియొక్క అవినాభావ సంబంధమును దృష్టిలోవుంచుకొని ఆలించుకునుగురించి ఆలోచించ వలసినదిగా గోరుతున్నాను

ఈసంబంధాన్ని దృష్టిలో పెట్టుకున్నపుడు మనకు స్పష్టముగా గోచరించేది ఒకటి. అది దాదాపు భారత దేశాన్ని సుమారు 1000సంలు పాలించినమహమ్మదీయయుగముకంటెకూడ అటుతరువాత దాదాపు 200 సంలు మనదేశాన్ని పాలించిన ఆంగ్లేయుల కాలములో–అదీ చివర శతాబ్దములో మనభాషపై, మన సంస్కృతిపై మనవిర్యజీవిత వ్యవహారములపై ఆంగ్లేయుల భాషాప్రాబల్యము ఏవిధముగా వ్యాపించిందో ఎంతగా అది మనలో జీర్ణించుకొనిపోయిందో ఒక్కసారిగుర్తుకుతెచ్చుకొనటము అవసరము.

ఈ నాడు ఆంగ్లభాష–ఏమూలదానితో పరిచయము లేనట్టిఒక పాఠారణ గృహిణికూడ పైమెంత? అని అడిగే అంతటి దాని ప్రాబల్యానికిలోనైయున్నటి వ్యవస్థలో ఇప్పుడుమనమున్నాము ఇక వెపభాషలలో ఆంగ్లేయుల నను కరించే దేశవాసులను గురించి చెప్పవనే యుండదు ఇదిఅంతా అంతర్జాతియ వాగరికత–క్రొత్తదానియందుండే వ్యామోహముతో జరుగుతున్న పనులు కనుక ఈలాంటి వారువెవరు యీ దిక్కు చూడటానికి యిష్టపడరు.

ఈ ఆంగ్లేయుల పరిపాలన కేవలము యీ పైనచెప్పిన వాటికే పరిమితమైయుండలేదు అది మనభావ స్వాతంత్ర్యమత విశ్వాసములలో–పవిత్రమైన వేదాల యందుండే నమ్మకాలలోను అద్భుతమైన మార్పులను తెచ్చినది. తత్ఫలితముగానే విద్యయందు వుండవలసిన పవిత్ర భావముగాని దాని గౌరవముగాని వుండకుండాపాయి ఈవిద్య కేవలము డిగ్రీలు సంపాదించటానికి ఉద్యోగములు సంపాదించటానికి పనికివస్తున్నది కోటాను కోట్లుఖర్చుచేసి అవిచ్ఛన్నముగా సాగిస్తున్న ఈ విధానము భారతదేశ పరిస్థితులకు తగినదిగాదని పెద్దలు తెల్పుతున్నారు పలికాలన్ని ఇక్కడ పేర్కొనటము సాధ్యమయ్యేదికాదు.

అదేమరొకవైపు–సంస్కృత భాష మనకు గలిగించిన లాభాన్ని చూచి నట్లయితే దానితో తెలుగునకుగల సంబంధాన్ని గాని ఇతర భాషల కున్న సంబంధముగానిపరిశీలించిన ఆశ్చర్యముఅపూర్వమయిన విషయములు బయల్పడతాయి

కొద్దోగొప్పో దేశ–భాషాచరిత్రలు అందరికీ తెలిసినవేమనదేశములో ప్రాచీన కావ్యాలు సంస్కృత భాషను విరివిగా వ్యాపింపచేసినారు. వేదాలు పురాణాలు ఉపనిషత్తులు కావ్యాలుఅన్ని ఆభాషలోనే వున్నవి పైనతెలిసినటు ఆంగ్ల భాష వలన ఒక ఆంధ్రులేకాక దేశము యావత్తు తన జాతీయతను ఎలాపోగొట్టుకొన్నదో దానికిమారుగాసంస్కృత భాషవలన భారతదేశంలో గలసమస్త భాషలు సమస్త ప్రజలు ఆ సంపర్కము వలన ఎంతోవికాసము పొందారు తెలుగునే గనుక యిందుకు ఉదాహరణగాతీసుకుంటే ఈ భాషవలన గలిగిన మహోపకారాన్ని మనము ఏనాడూ మర్చిపోలేము దేశభాషలో తెలుగులెన్నఅని వామండి ఏర్పడిందంటే మహాభారత భాగవత రామాయణంలాంటి ఉద్గ్రంథాలు సాటిలేనివిగా వెలశాయి అంటే కేవలము సంస్కృత భాషనుంచి 80 వంతుల పదాలు తెలుగులోనికి తెచ్చుకోవటమేనని గ్రహించాలి

కావునపై దానినమనరించిచూస్తే ఒక మహా భాషవలన మన దేశ చరిత్ర–సంస్కృతి విశేషముగా కాపాడబడితే అదే మరొక భాషవలన ఇవి అన్నికూడ నశించిపోయి చివరకు మన భాషలను జాతిని గురించే స్థితిలో లేకుండ పోతున్నాము అన్న మాట!

ఈ విధముగా ఈ రెండింటిని పోల్చి చూచినప్పుడు తెలుగు భాష ఉద్ధరణకు పూనినపుడు ఏవిధముననుసరించి మన ఆలోచనలుండాలో వాటిని ఆచరణలో ఎలా పెట్టాలో దీనిని ఎట్లా అధునికరణ చేయాలో నిర్ణయించడములో ఒక అభిప్రాయమునకు వస్తాము ఇక యీ సంస్థను ఏర్పాటు చేసిన ఉద్దేశ్యమును బట్టి విద్యాలయములలో బోధించే భాష ఏ విధముగా వుండాలని ఇచ్చట చర్చకొచ్చే విషయము. ఈ ఆలోచన చేసేటప్పుడు ఈవరకే వివాదములోనున్న వ్యవహార భాషను గూర్చి ముందుగా ఒక నిర్ణయానికి రావలసి వుంటుంది వ్యవహార భాష వాడుకలో కొంత మందికి భిన్నాభిప్రాయాలు వుండవచ్చు. అది వారాలోచించే దృక్కోణమును బట్టి వుంటుంది. ఈ ఆలోచనలు కూడ మనకు పుషినిచ్చేవిగానే తీసుకోవాలిగానిఛాందభావాలని వాటినిపరిహరించనకూడదు.

అయితే ఈ వ్యవహార భాష వ్యాప్తిలోనికి వచ్చినదన్న తరువాత ఇంతకు జరిగినదేమిటి? దీనికి ప్రాముఖ్యము ఎటా యివ్వాలి? అన్నవి మనకు సమస్యలు మార్పులాజరగిన వ్యవహార భాషలోనుసాహితి గ్రంథములు వెలయటము కరినత్వము గల గ్రాంథికాన్ని తగ్గించుకోవటము కావ్యాలనుఅందుబాటులోకి తెచుకోవటము మొదలైన ప్రయోజనములు కలుగుతున్నాయని చెప్పుకుంటున్నాము గ్రాంథిక భాషవల్ల ఏవో అడ్డంకులు వున్నవని చెప్పుకునే కంటె ఆ భాషను విరించడానికి క్రమముగా దూరమై దాని బరువుభారాన్ని మోయలేక పోతున్నామని ఇచట అనుకోవాలి కారణము మనకు యితర భాషల పత్తిడి మొత్తము విద్యావిధానపు బరువు ఈ గ్రంథస్త భాషకు విముఖతను కలిగిస్తాయనినా అభిప్రాయము. కనుక మనము ఏకొంత మాత్రమయిన ఈ లింకు భాషలపై తగిన పరిమితి ఏర్పాటు చేస్తే మన బాలురందరికీ మాతృభాషను చదువుకొనుటకు మరికొంత శ్రద్ధ కలుగుతుంది మరి లేత ప్రాయము నుండి అనగా మూడవ తరగతినుండే ప్రారంభించిన ఆంగ్ల బోధన సంపూర్ణముగా ఏడవ తరగతి వరకు లేకుండా చేయాలి

మరియు పాఠశాలలో సంపూర్ణముగా ఈ వ్యవహార భాషనే ప్రవేశపెడితే సుదూర కాలములోనే మన పూర్వులు ప్రసాదించి పోయిన కావ్యాలను అర్థం చేసుకొనటముగాని భాషపట్టుపట్టడముగాని జరిగేపనిగాదు వాడుకలో వుండదు. కావున అర్థముగాని ప్రమాదము కూడా వుంటుంది. అప్పాదన వుండదు

వాడుక భాష అంటున్నామే గాని దాని స్వరూపము ఏమిటి? ఎంతవరకు?

ఈభాషలో యెంత సంకరము చేరినది?" ఇదిసవరించుకోటానికి కూడాపెద్ద పని చేయవలసినదేగా? కావున ఈవ్యవహార భాష సాహిత్య సంబంధములేని కేవలము విషయబోధనే ప్రధానంగా గలచరిత్ర సైన్సుమొదలైయిన పాఠ్యభాగాలందు యదేచ్ఛగా వాడుకుంటూ సాహిత్య సంబంధముగా మాత్రము ఒక క్రమముతో గ్రాంథిక భాషనే వుపయోగించ వలెనని మనవి చేస్తున్నాను

2 ఇకమన భాషలో సమగ్ర లక్షణము కలిగిన ఛందోవ్యాకరణ అలంకార గ్రంథము ఒకటికూడా వెలవడంది అందరికీ తెలిసిన విషయమే "తెలుగున కున్న వ్యాకరణ దీపముచిన్నది" అని తిరుపతి వెంకటకవులు కూడఅన్నారు. ఉన్నదికేవలం సంస్కృతభాషా ప్రమాణాన్ని అనుసరించి విరచిత మైనట్టివే. ఈ విషయంలో అప్పకవి లిమ్మనగుంటి, బాలవ్యాకరణ కారుల ఆశయాలు నేటి దనుక ఎరనూలేదు. కనుక ఈ సంస్థ లన్నియు కలిసి విద్యాలయములలో వాడుకకు గాను శిష్టవ్యవహారిక భాషా స్వరూపాన్ని నిర్ణయించి ఒకవ్యాకరణాన్ని వ్రాయించే బాధ్యతకు పూనుకోవలసియున్నది

3. తరువాత ప్రాధాన్యమునకొచ్చేది లిపి సంస్కరణ ఉలిపిన సంస్కరించాలనే భావముచాల సంవత్సరాలనించికలిగింది ముఖ్యముగా ఇదిఇంగ్లీషు మొదలైన భాషలవలె వేగంగాపైపు చేయటానికి వీలులేక మిక్కిలి వర్ణములుదీర్ఘములు నత్తులు మొదలైన జిలుగు పనులనేకము ఒకఅక్షరము మీద చేస్తూ ఆలాన్ని పోగొట్టుకోవలసి వస్తున్నది విజ్ఞులు ఈవరకే కీబోర్డును గురించిసూచనలు యిచ్చి యున్నారు. ప్రభుత్వము ఏమి చేసిందో తెలియదు గాని. దీ ని ని బాగా ఆలోచించి సమగ్రమైన సంస్కరణకు పూనుకోవలయును.

4 పూర్వులు ప్రసాదించిన తాళపత్ర గ్రంథములు చూడనవి అనేకము తంజావురు సరస్వతి మహాలు నందు మద్రాసుప్రాచ్య లిఖిత భాండాగారము నందు అనేక మంది వ్యక్తులువద్దపడియున్నవి కనీసధర్మముగా వీటిని తక్షణమే తెప్పించి శుద్ధప్రతులు వ్రాయించి వీలున్నన్ని ప్రకటిస్తూపోవాలి ఇంకా రాజధాని నగరములో సమగ్రమైన ఒక పరిశోధనా గ్రంథాలయమును ఏర్పాటు చేయుట ఎంతోఅవసరము

5. ఇక పరిపాలనకు గానుభాషను వాడటములో జరిగిన తాత్పారము అందరికీ తెలిసినదే ఇకనైనను అన్నిశాఖలందుదీనిని వెంటనే అమలుపరేలాచూడటము అవసరము దీనికి ముఖ్యసాధనపై పుశిక్షణ

6అన్ని ఒకఎత్తుఉపాధ్యాయులబోధన శిక్షణ ఒకఎత్తు. ఈరంగంలో తెలుగుఉపాధ్యాయుడు యిప్పటివరకూ నిరాదరింపబడ్డాడు వారివేతనాల విషయాలలో గాని ఉద్యోగ విషయాలలో గాని ఏమాత్రము పోల్చ్చా హము లేదు. కనీసము ఈ తెలుగు గుమస్తా వుద్యోగానికన్నా పనికిరాకుండా వున్నది కదా? కనుక ఈ విషయములో ఉపాధ్యాయ సంస్థలతోటి మేధావులతోటి ఆలోచించి వారి సమస్యలు తీర్చవలసియున్నది. శిక్షణా సౌకర్యములు కూడా ఎంతో వృద్ధిపరచవలసియున్నది

పెద్దపులి

మూలం:
ఆర్. కె. నారాయణ్

అనుకరణ:
ఎన్. ఎన్. రావు

మెంపి అడవుల చుట్టు ప్రక్కలవున్న గ్రామాలలోని ప్రజలంతా గత అయిదు సంవత్సరాల నుంచీ ఒక పెద్ద పులిచే బాధలు నొందుచున్నారు. దాన్ని తుదముట్టించుటకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు గానిలాభంలేక పోతున్నది. తుట్టతుదకు దాన్ని హతమార్చటం జరిగింది. ఆరోజు గ్రామీణులంతా ఆనందంతో ఉప్పొంగి పోయినారు. వారి సంతోషానికి పట్టపగ్గాలు లేవు. అదొక పండుగ దినంగా భావించారు. ఆ పెద్ద పులిని చంపిన వారిని పెద్దహీరోలుగా కొనియాడారు. వారిని రకరకాల అందమైన పూలదండలతో ముంచెత్తారు. చక్కగా అలంకరించ బడిన ఒక పెద్ద

కథానిక

ఎద్దుల బండిమీద వారినందరిని కూర్చోబెట్టి మరొక చెత్తబండిమీద చనిపోయిన పులిని పడేసి పురవీధులగుండా మేళతాళాలతో ఊరేగిస్తున్నారు. ఆ రోజు ఆ గ్రామస్థులంతా పనిమానుకొని ఆనందోత్సహాలతో ఆ ఊరేగింపులో పాల్గొన్నారు

ఈ గందర గోళాన్నంతా మేమంతా అనతి దూరాన్నుంచి గమనిస్తున్నాం. మాలో అతిగా మాట్లాడే ఒకరు "దాని సంగతి నేచెబుతారండి – ఆ కథ నాకు తెలుసు" అంటూ ఒక వేపచెట్టు క్రింద కూర్చోబెట్టి కథ చెప్పటం మొదలు పెట్టాడు. "నేనొక రోజున మారుమూల ఉన్న కొప్పల్ అనేగ్రామంలో క్యాంపు చేస్తున్నాను. ఆక్రగ్రామంలో నేనేమి చేస్తానని మీకు ఆశ్చర్యంగా ఉండొచ్చు నేనొక ఎరువుల వ్యాపార కంపెనీ ఏజంటునని మీకిదివరలో చెప్పితినిగదా. అది నాజీవితంలో అతినికృష్టమైనది. నెలకు యిరవై ఐదు రోజులు మూలమూల గ్రామాలకు వెళ్ళి ఎరువులను గురించి ప్రచారం చేయాలి. అందులో యీ కొప్పల్ గ్రామం కూడా ఉన్నది. అదికుగ్రామం అని చెప్పటానికి కూడా వీల్లేదు. రెండు విధుల్లో నిలభయ్యి ఇళ్లుమాత్రం వున్నాయి. చుట్టూ అడవి తప్ప యింకేమీ లేదు. పైగా ఆప్రదేశమంతా తడిసి బురదరొచ్చుగా వుంటుంది. అట్టి గ్రామానికి మాకంపెనీవారు నన్నెందుకు పంపారో తెలియదు. అక్కడ ఒక చిన్న రైల్వేస్టేషన్ కూడా వున్నది. అందులో వయస్సు మళ్లిన ఒక స్టేషన్ మాస్టరుకు, ఒక రైల్వే పోర్టరు మాత్రం పని చేస్తూవుంటారు. అదొక స్టేషన్ అని చెప్పటానికి వీలేదు. అదొక పనికిరాని రైలుపెట్టె. అందులో నుంచే అప్పుడప్పుడు వచ్చే ప్రయాణీకులకు స్టేషన్ మాస్టరు టిక్కెట్లుయిస్తాడు.

నవంబరు నెలలో ఒకరోజు ఉదయాన ఆవూళ్లోదిగాను. నన్ను చూచేటప్పటికి స్టేషన్ మాస్టరికినంతోషంవచ్చింది నాలాంటి ప్రయాణీకులను అక్కడ యింతవరకు అతడుచూడలేదు వెంటనే నన్ను ఆహ్వానించి అతిథిగావుండమని కోరాడు. నన్నుతీసికొని పోయిఒక స్టూలుమీద కూర్చోబెట్టాడు. ఒకక్షణంలో పనిముగించి. స్టేషన్‌కు తాళం వేసినన్ను యింటికి తీసికొనివెళ్ళాడు. ఆయిలు రాతితో కట్టిందేగాని అతి చిన్నది. ఒకగది ఒకవంటగది. వెనుకాల కొద్దిఖాళీ స్థలం మాత్రంవున్నాయి అందులోనే స్టేషన్ మాస్టరు ఆతనిభార్య పడుగురు సంతానంతో కాపురంచేస్తున్నాడు. నాకుభోజనం పెట్టినతర్వాత స్టేషన్‌కు మైలుదూరాన వున్న గ్రామానికి పోర్టరునిప్పి పంపాడు. అక్కడ వున్న కొద్దిమంది రైతాంగాన్ని సమావేశపర్చి. ఎరువుల ఉపయోగాలను గురించి ఉపన్యసించాను. వాళ్ళుసావధానంగావిని. నేనిచ్చిన శ్యాంపిల్ ప్యాకెట్లు తీసుకొని రకరకాలుగా విమర్శిచేస్తూ వెళ్ళిపోయినారు. నేను మూటముల్లె సర్దుకొని స్టేషన్ మాస్టరు వద్దకు బయలుదేరాను.

ప్రొద్దుగ్రుంకింది. నాగొంతుబొంగురుపోయింది. నేను వెళ్లేరైలు మరునాడు ఉదయం 5.30 గంటలకు వస్తుంది. ఆ రాత్రి స్టేషన్ మాస్టరు గారితోటి కుజించాను. ఆ యిల్లు యిరుకుగావుంటాన అచ్చటనుంచివెళ్ళటం మర్యాదగావుంటుందని తలచాను పోర్టుఫారంమీద పడుకుంటానని చెప్పాను అందుకువారు సమ్మతించలేదు కాని స్టేషన్ గదిలో పడుకొనుటకు స్టేషన్ మాస్టరుగారు ఏర్పాట్లు చేశారు. ఆగదికూడ పెద్దబల్ల కుర్చీతోనిండి వున్నది. అవిసర్దుకొని ఒక మూలచోటుచేసికొన్నాను. యింకా ఎనిమిది గంటలుండాలి పడుకొన్నాను. ఆనిశీథ సమయంలో రకరకాల ధ్వనులు రాత్రి సంచరించేపురుగులు పాదల మాటునుంచి వచ్చేవింత వింతకూతలు నన్ను నిద్దురపోనివ్వలేదు. లేచితలుపు గడియ వేసి, ఏకాంతంగా పడుకొన్నాను కాని నిద్దురపట్టలేదు. తిరిగిలేచి తలుపు కొద్దిగా తెరచి. కుర్చీఅడ్డంగాపెట్టి పడుకొన్నాను.

బాగా నిద్దురపట్టింది. ఒకకలవచ్చింది కాంతిలేని చంద్రకాంతిలో ఒకకొండశిఖరాన నిలబడి అడుగునవున్న లోయను చూస్తున్నట్లు. పిల్లవలె వుండే జంతువుల ఛాయలు అనతి దూరంలో చూస్తున్నట్లూ, ఆనంద పడుతున్నట్లు. ఆతన్మయంలో అవి నాదగ్గరకు వచ్చినట్లు కూడా గమనించలేదు. కానీపటికి నిదానించి చూసేటప్పటికి అవన్నీ పెద్దపులులు. వెంటనే స్టేషన్ రూముకు పరుగెత్తాను.

ఈలోగా గాలికి కుర్చీ నా మీద పడ్డది. నేను కళ్ళు తెరచి చూచేటప్పటికి ఒక పెద్దపులి లోనికి రావటానికి ప్రయత్నిస్తున్నది. నేను అయోమయంలో పడిపోయాను. ఇది నిజమా భ్రాంతియా అని ఆలోచనలో పడిపోయాను. మొదట్లో స్టేషన్ మాస్టరుగారు వస్తున్నారని అనుకొన్నాను. కాని పెద్దపులి తోక ఆడి చుకుంటూ వస్తున్నట్లు స్పష్టంగా కానవస్తున్నది. ఆ రోజుతో నాకూ ఎరువుల కంపెనీకి ఋణం తీరిపోయిందనుకొన్నాను. కుర్చీ చప్పుడికి పెద్దపులి సంచెపాంతో నిలబడిపోయింది. నిర్జనంలో పెద్దపులుల ఆట చూచి వుంటాన ధైర్యంతో బల్ల స్టూలు నా ముందుకు లాక్కున్నాను. బల్ల లాగుతుంటే దాని మీద వస్తువులు క్రిందపడిపోయినాయి అందులో ఒక టేబులు లాంపు పిస్టులు పొడుగాటి కత్తి వున్నాయి. నేను చాటున పెద్దపులి చర్యలను చూస్తూనే వున్నాను. పెద్దపులి కూడా నన్ను మింగటానికి యత్నిస్తూ గాండ్ర పెట్టింది. అలరుపుకు స్టేషను అతా దద్దరిల్లింది. నా ప్రాణం పోయింది నా భార్య దురదృష్టానికి జార పడ్డాను

కుర్చీ అడ్డు పెట్టుకుని శబ్దం చేశాను. పెద్దపులి సంచేహంతో రెండడుగులు వెనక్కి వేసింది కానేపు ఒకరినొకరం చూచుకున్నాం. పెద్దపులి భయంకరంగా తోక పైకెత్తి తీక్షణంగా చూస్తున్నది హఠాత్తుగా ఎగిరి గోళ్ళతో క్రిందగీకింది. బాగా పదును పెట్టుకుంటున్నది. అనుకున్నాను. మడవువాసన కొట్టుతున్నది. నాకు వికారం జనించినది. పెద్దపులి నాలుగు కాళ్ళతోనూ క్రిందరాస్తూ నాపాలిట ఒక పెద్ద వెనుభూతంలాగ తయారైంది. ఉన్నట్టు వుండి అమాంతంగా బల్లమీద దూకింది. ఆ దూకుడుకు ఆ బల ముద్దయిపోయిందనుకున్నాను. గాని అది గట్టి చెవగలది అగుటవల్ల అది పగలలేదు. దానిమీద ఎక్కి కూర్చుంది. నన్ను పంజాతో కొట్టుటకు యత్నించింది గాని స్టూలు అడ్డు వుండటవల్ల లాభం లేకపోయింది. నేను నక్కినక్కి భయజాంత్రులతో మూలగా కూర్చున్నాను. అది అనేక రకాలుగా నన్ను భయపెట్టింది. తుదకు లాభంలేక బల్లమీద నుంచి క్రిందకు దూకింది ఈ రకంగా బల కుర్చీల సహాయంతో మా యిద్దరి మధ్య కొంత సేపు పోరాటం జరిగింది. నిదానంగా పెద్దపులి గమనించి పంజాతో బల్ల సందుగుండా లాగుటకు యత్నించింది చాకు భయంపోయి అంతులేని పోరాటంచేయింది. తెగించాను. సెషన్ మాస్టరుకు తలతో దాని పంజామీదపొడిచాను బాధపుట్టి వెనక్కి తిరిగిందిందరవందరగా గర్జోలుచేయడం ప్రారంభించింది. తిరిగిపంజాబల్లసందుగా పెట్టింది. తిరిగి కత్తితో పొడిచాను. ఈ రకమైన పోరాటంలో పులిమూడుగోర్లు కత్తిరించాను.

తెల్లవారి బదుగంటలకు స్టేషన్ మాస్టరు పోర్టరు అమాయకంగా స్టేషన్‌కు వచ్చారు. వారిరాకను గమనించిన పెద్దపులి నన్ను వదలి వారివెంటపడ్డది, వాళ్ళు పలాయన మంత్రంపఠించారు, స్టేషన్ మాస్టరు ఇంటికి పరుగెత్తుకొని వెళ్ళి తలుపుబిడాయించుకొన్నాడు. పోర్టరు చెట్టెక్కికూర్చున్నాడు. పెద్దపులి వెంటనేవున్నది 5-30 గంటలవరకు ఆ దృశ్యం అలాగేవున్నది. అప్పుడు ఒక గూడ్సుబండి స్టేషన్‌కు వస్తున్నది. అది పెద్ద పెద్దకూతలు పెట్టుకుంటూ నిప్పులు గ్రక్కుతూ రణగొన ధ్వనిగావిస్తుంటే పెద్దపులి భయపడి అడవిలోకి పారిపోయింది.

తిరిగి ఆపులి ఈప్రాంతానికి వచ్చినట్లు లేదు. కానిఅప్పుడప్పుడు అడికేసే రుచాగతాలను గురించి చెబుతూవుంటారు. ఆ పులియే యిప్పుడుచంపి బండిలో వూరేగిస్తున్న పులి. నాకుబాగాగుర్తు. ఆపులిని చంపిన వారినందరిని గౌరవించాల్సిందే వారుధైర్యంగా తుపాకీతోదాన్ని ఎదుర్కొని హతమార్చారు అలాగే నేను ఒంటరిగా. ఎట్టిఆయుధం లేకుండా అతి ప్రమాదకరమైన పరిస్థితులలో ఆపులితో పోరాడినందుకు నన్నుకూడా మెచ్చుకుంటారని యీ కథను మీకుచెబుతున్నాను."

అతడు వెళ్ళిరతరువాత మేమంతా కలసి పులిదగ్గరకుపోయి కుతూహలంగా పరీక్షించాము యథార్థంగా దాని కుడి పాదాని మూడుగోళ్లు ఊడిపోయినట్టు కనిపించింది. అక్కడచేరిన పిల్లలను ప్రక్కకుచేరగా. "సామాన్యంగా ఆడవులలో తిరిగేవారు. పులిపిల్లలను పట్టుకుంటే దానిగోళ్లు తీసివేసి గారడీ వాళ్ళకు యిస్తూవుంటారు. సాధారణంగా పులిపిల్లలను చంపరు. ఈపులి గోళ్లుకు తీసివుకూడా అలాగే జరిగివుండొచ్చు" అంటూ తేలికగా చెప్పారు.

వింతగా వచ్చిన పరివర్తన

నర్రా సుబోధ్‌కుమార్

గాలి బలంగా విస్తున్నది కెరటాలు మరిమరీ పైకిలేస్తూ మొనలుదేరి మురుగులు గ్రక్కుతున్నాయి సముద్రం మీద పడులు ఎక్కడికో దూరదూరాలకు పొతున్నాయి ఆ సముద్రం నీలిమైదానంమీద మరికొన్ని పడులు ఒకే వైపు ప్రయాణంచేస్తూ లోతుల్లోకి అదృశ్యమౌతూ మళ్ళీకెరటం వచ్చిన ధ్వనులో పైకిలేస్తూ, దట్టంగాఉన్న ఆ మురుగులు తమాషాగా కనిపిస్తున్నాయి సముద్రపు అలలతో కొట్టుకొనివచ్చి తీరాన గులకరాళ్ళమీద పెదజమ్మినట్లు పడివున్న గడ్డిమొక్కలు కొన్నితుప్పు రంగుగానూ, కొన్నిబంగారు రంగుగానూ. మరికొన్ని ఆకుపచ్చగా ఉన్నాయి పద్మజాంధవుని ఎరుపు కిరణాలు ఆప్రాంతాన్నంతా అవరిస్తున్నాయి ఎఱుపు కాంతితో ఆప్రదేశమంతా నిండి అందంగా కనిపిస్తుంది. నిశ్శబ్దాన్ని భంగంచేస్తూ జనం ఎక్కువవుతున్నారు పిల్లలువారి యిష్టానుసారంగా ఆటలను ఉత్సాహంతో ఆడుకొంటున్నారు. వివిధరకాలవారు అక్కడక్కడ కూర్చొని కబురు చెప్పుకుంటున్నారు. బంతిఆట ఆడుతున్న పిల్లలకు కొంచెం దూరంలోనే కూర్చొనిఉన్న నవీన్‌కుమార్ నిర్మలాకాశంవైపుతదేకంగా చూస్తున్నాడు ఆతనిస్మృతి పథంలో ఆరువేల క్రిందట జరిగినసంఘటనొకటి మెదిలింది నవీన్‌కుమార్‌కు. భార్య అనూరాధ నడవడి నచ్చలేదు. అనూరాధ గర్వంగాతిరగడం ఆడంబరంగా ఉండటం, కృతిమాలంకరణచేసుకోవడం ఫ్యాషన్‌గా తిరగడం పెరిలిన్ చీరెలు కట్టడం యిత్యాది అలవాట్లుఆతనికి నచ్చలేదు. వివాహమయిన వారంరోజుల తరువాత అనూరాధ అలవాట్లు కోపంతెప్పించాయి

రాత్రి పడుకునే సమయాన రాధను చూసి "అనూ నీ అలవాట్లేమీ నాకు బావుండలేదు గర్వంగా తిరగడం, ఫ్యాషన్‌గా అలంకరించుకోవడం నీ ఇష్టమొచ్చినది చెయ్యడం నేటినుండి నీ పద్ధతి మార్చుకుంటే బావుంటుంది." అన్నాడు అనూరాధకు యీమాటలు కోపాన్ని తెప్పించాయి

"నాయిష్టానుసారంగా ఉంటాను. అదివా స్వభావం" అంది భర్తవంక తదేకంగా చూస్తూ

నవీన్ హృదయానికి యీమాటలు ముండ్లులా గ్రుచ్చుకపోయాయి దానితో అతనికి మరికోపం వచ్చింది.

"నీ ఇష్టమా? ఏమిటినీష్టం? నేనుచెప్పినట్లు చెయ్యడం మంచిది. అదివా ఆజ్ఞ, భార్య భర్తకు అణగిమెలగాలి" అని నవీన్‌కుమార్ భార్య చెంపపైన ఒకటి వేశాడు ఆదెబ్బతో అమెకుప్పలా క్రిందకూలిపోయింది నిశ్చేష్టయై, ఆమెలోని అభిమానం దెబ్బతిన్నది. కనులనుంచి నీరు వచ్చింది ముఖమంతా ఎఱ్ఱబడింది. ఈరివురి మధ్యా భయంకరమైన నిశ్శబ్దదేవత నాట్యంచేస్తూంది. నవీన్‌వరండాలోకి వెళ్ళిపోయాడు. అనూరాధ నేలపై కూలిపోయింది.

ఆ సంఘటనతో యిరువురూ ఎవరికి వారేగా అభిమానం విడలేక కా

(శివ వేణి తరువాయి)

వెళ్ళండి నేనురాలేను"

"అదేపోతుందిలే కానేవయితే"

"చూడండినాకు తలనొప్పిగా ఉంది నేనురాలేను, అంతయిష్టముంటే మీరు వెళ్ళండి"

"సరేనీయిష్టం" అని బాత్‌రూంలోకి దారితీశాడు నవీన్‌కుమార్ సినిమా కి వెళ్ళాడు. అనురాధలాలా నేమంచం పైన పుస్తకంచదువుతూ పడుకొనివుంది"

నవీన్ కుమార్ లెక్చరర్‌గా పని చేస్తున్నయువకుడు చిన్న తనంలో నే తండ్రిని పోగొట్టుకోవడంవల్ల తలి శాంతమ్మ అతనిని క్రమశిక్షణతో కట్టు బాట్లతో పెంచింది అతని తండ్రిబాగా సంపాదించిన డబ్బుండంవల్ల, శాంతమ్మ అన్న రామారావు శ్రద్ధవహించి అన్నీ శ్రద్రంగాకాపాడుకుంటూ వృద్ధిచేశాడు. ఫిల్ముడిస్ట్రిబ్యూటర్ కంపెనిస్థాపించాడు రామారావుకూతురుఅనురాధను. నవీన్ కుమార్ కుశ్చివివాహంచేశాడు. రామారావు శాంతమ్మపట్టుపట్ట డంతో రామారావు అతని భార్య లక్ష్మితో అక్కడుంట్లోనే ఉండిపోయారు. రాధ బి.ఏ. వరకూ చదువుకుంది చిన్నతనము నుండి తనఅత్తవద్ద ఎంతోచనువు. చిన్నప్పుడు ఎన్నియో పర్యాయములు అత్తవద్దనే కాలముగడిపినది కావతోఅడుగొనుచూ కలహించుచూ గడిపిన రోజులికను అనూరాధ మరవలేదు. ఆటలలో తాను గెలువక కావతో కలహించినవుడెన్ని మార్లో అత్తనపక్షమున ఉండి తమ్ము గెలిపించినది. కాపురమునకు వచ్చినతరు వాత తాను గడిపిన ఆరుమాసాలు ఒక గడియగా జరిగిపోయినది అత్తవారింట ఉన్న భావమే తనకుకలుగలేదు.

నవీన్ సినిమామంచి ఇంటికిరాగానే పదిన్నరయింది. శాంతమ్మ కొడుకు రాకకు ఎదురుచూసి కొడుకు రాగానే భోజనంపెట్టింది. నవీన్ భోజనముగించి పైకెళ్ళాడు.

పై నదీపాలు వెలుగుతూ నేవున్నాయి అనురాధ మంచంపైన పడుకొని ఇంకా అవుస్తకాన్నే చదువుతూంది. నవీన్ వెళ్ళి పడుకున్నాడు. అనురాధ. నవీన్ రావడంచూసినా గమనించనట్లే ఊరుకుంది.

"అమా! సినిమా చాలాబాగుంది. పాటలుకూడా బాగున్నాయి" అంటూ నవీన్ సంభాషణను ప్రారంభించాడు.

"చూడండినేను పుస్తకం చదువుతున్నాను దయచేసి నన్నుడిస్టర్బ్ చేయకండి"

"ఇంతరాత్రివేళకూడాచదవటమా"

"అదినాయిష్టం నాటనిద్ర రావడంలేదు. చదువుకుంటున్నాను మీకునిద్రొస్తేపడుకొండి నన్నుమాత్రం దయచేసి మాట్లాడించకండి"

నవీన్ ఈమారు అనూరాధ మాటలతో ఊరుకున్నాడు అక్కడఅక్కడ జరుగుతూన్నాడు, నిద్రరావడంలేదు. నవీన్‌కు. అనూరాధ మనసుతెలుసుకాని అమెప్రవర్తనను మార్చుటకు ప్రయత్నిస్తూనేఉన్నాడు. నవీన్‌నిద్రాదేవి ఒడిలోకి జారుకున్నాడు. అనూరాధ భర్త పడుకోవటముచూసి. తనూ పుస్తకం టేబుల్ పైనపెట్టి లైట్నార్పివడుకున్నది

తెల్లవారింది. నవీన్ స్నానంచేసిపైకొచ్చాడు. అనూరాధ ఇంకా పడుకునే వుంది. ఆమె నిశ్చలంగాఉంది. సూర్యోదయ సమయానికి కమలం వికసించినట్లు ఆమెఅందం, యౌవ్వనం వికసించిన అ

డాక్టరు అవండి

హోమియోపతి వైద్యాన్ని పోస్టుద్వారా నేర్చుకుని ఎమ్. డి. హెచ్ డి పట్టా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం

HIND HOMEOPATHIC COLLEGE
(AB), Sonepat (Hariana)

సంక్రాంతి సందర్భంగా

మా అభివందనములు

ఫ్యాసిషన్స్ [సికింద్రాబాద్]

ఎలక్ట్రిక్ డ్రెస్ వర్కర్స్

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత వైనా మీ కెట్టి కారణము వల్ల వైనాస్త్రీపురుష సంబంధములైన గుప్తరోగములు కల్గినయెడల 45 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన కాశీ రౌహాన్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌవనమును పుష్టిని పొందగలరు. మీకెట్టి సంకోచము, అవసరములేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగానుంచబడును. సంప్రదించు వేళలు ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9.

మేనేజర్

తుల్జీప్ మెడికల్ హాల్

మొఘల్‌జాహి రోడ్

మోజంజాహిమార్కెట్ వద్ద,

హైదరాబాద్

(1947 స్థాపితము)

వింతగా వచ్చిన పరివర్తన

ఊమర పుష్పాలా నవీన్‌కుతోచాయి. నవీన్‌ను ముగ్ధున్ని గావించాయి.

"బాబూ నవీన్ టిఫిన్ అయిదిరా" శాంతమ్మ. నవీన్‌నిద్రదిరుండి కేక వేసింది

తల్లి పిలుపుతో నవీన్ ఈలోకంలోకి వచ్చాడు. నవీన్ క్రిందికి వెళ్ళి టిఫిన్ పూర్తిచేసి. పైకొచ్చాడు. అపు డే అనూరాధ తేయ. భర్తనుచూచి ఆశ్చర్య పోయి చెం చూసింది. తొమ్మిదయింది

"అప్పుడే కాలేజీకిపోకున్నారే?'

"లేకుంటే నీ లా గ పొద్దస్తమానం నిద్రపోతానను కుంటావా?"

ఈ మాటలో అనూరాధ ఊర్కొని గబగబా క్రిందికి వెళ్ళింది.

నవీన్ బట్టలేసుకుని పుస్తకాలు తీసుకొని క్రిందికి దిగి "అమ్మా! నే కాలేజికి వెళ్తున్నా!" అని గట్టిగా బాత్‌రూమ్‌లో వళ్ళను తోముకుంటూన్న అనూరాధకు వినబడే ట్లు అన్నాడు.

వంటట్లో ఉన్న శాంతమ్మ కొడుకు పిలుపువిని" ఆ వస్తున్నారా! ఇ ది గో ఇప్పుడే" అంది

రామారావుగారి భార్య లక్ష్మి అప్పుడే పూజ ముగించుకొని సోఫాలోకి వచ్చింది, నవీన్‌ను చూసి "ప్రసాదం తీసుకో నవీన్" అంటూ ప్రసాదాన్ని నవీన్‌కు ఇచ్చి

"టిఫిన్ తినకుండా వెడ్తే లేవా బాబూ"

"అమ్మతెస్తుందత్తయ్యా. అయిపోయి వుండవచ్చు.వంట మామగారు వెళ్ళా రాత్తయ్యా ఆఫీసుకి!"

"రాత్రి చాలా పొద్దుపోయి వచ్చారు ఇంకా లేవలేదు."

"అటిఫిన్ ఇ ది గో రా!" అంటూ శాంతమ్మ టిఫిన్‌ను కొడుక్కి అందించింది

"వస్తానమ్మా. వస్తానత్తయ్యా" గుమ్మం వద్ద వెళ్ళి "బయ బయ్" టాటా అని మళ్ళీ గట్టిగా చెప్పి వెళ్ళాడు.

నవీన్ కాలేజీకి చేరుకున్నాడు. గుంపులు గుంపులుగా విద్యార్థి. విద్యార్థినులు కాలేజీలో పలికి ప్రవేశిస్తున్నారు

నవీన్ గ్రంథాలయం గదికి వెళ్లాడు. గ్రంథాలయంలో పుస్తకాలను చెదుకుతున్నాడు.

"నమస్కారం నవీన్‌గారు"

"ఓనువ్వా మంజుల ఏమిటి?

"మీరు నిన్న చెప్పిన నోట్సు వాక్యార్థం కావడం లేదు దయచేసి మరో సారి చెప్తారావాకు"

"అర్థం కాలేదా? సరే మళ్ళీచెప్తా రా అక్కడ కూర్చుందాం"

మంజుల నవీన్ విద్యార్థిని. నవీన్‌కు మంజుల అంటే ప్రత్యేక గౌరవభావం వుంది. ఆమె నిరాడంబరంగా ఉంటుంది. ఆమెకోలముఖంపైన తీర్చిదిద్దిన ఆబొట్టు ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తుంది. నవీన్ ఆమెను చూచి నప్పుడల్లా అనూరాధ గుర్తుకు వస్తుంది. ఆతడు క్లాసులోని ప్రతి విద్యార్థి. విద్యార్థినీ అభిమానాన్ని చూరగొన్నాడు. వారందరికిలెక్చరర్ నవీన్ కుమార్ అంటే అమిత గౌరవం. ఆతను క్లాసులో పాఠం చెప్పూంటే వారందరికి ఒకానొక మధురలోకంలో విహరిస్తున్న ట్టుంటుంది. విద్యార్థుల శ్రేయస్సు కోరి వారికి శ్రద్ధగా పాఠాలు అర్థమయ్యే పద్ధతిలో చెప్తూంటాడు.

సాయంత్ర సమయం అయింది నవీన్ ఇంటికి చేరుకున్నాడు. హాలులో అనూరాధ కూర్చుని ఏదో అల్లుకుటూంది నవీన్ అనూరాధగారు ఏదో అల్లుతున్నారే ఎవరికి? అడుగవచ్చునా?" అని ఆమెను ఉడికించాలనే భావంతో అడిగాడు.

"మీకొరకే. పాపం చలికి బాధపడతారో ఏమో అని జాలేసి స్వెట్టరు అల్లుతున్నాను" అని అంది నవీన్ మాట్లాడుతున్న తీరును గమనించి.

"ఎన్నిదినాల్లో పూర్తి అవుతుంది? అని మళ్ళీ" అడిగాడు.

"ఏమో చెప్పలేం త్వరలోనే" అని తిరిగి జవాబిచ్చింది. వాకోసం ఎంత శ్రమిస్తున్నావు.

"భర్త కోసం భార్య శ్రమించడం కర్తవ్యంగా!"

కొడుకూ కోడలి సంభాషణను విని శాంతమ్మ హాలులోకి వచ్చింది.

"మీమాటలు చాలించి తయారై దేవాలయానికి వెళ్ళరండి. లేవండి" అంది, ఇద్దరూ సంభాషణను చాలించి లేచారు.

నవీన్ ధోవతి, కమీజు ధరించాడు. అనూరాధ గులాబిపిల్లు చీరకట్టి. తెల్లని జాకెట్టు వేసుకుంది. మెడలో నగలను అలంకరించుకుంది.

శాంతమ్మ కోడలిని చూచి "ఈ రోజుల్లో ఆడపిల్లలకు మన ఆచారమే గిట్టదు. పైగా ఫ్యాషనంటారు" ఏమి ఫ్యాషనో వారికే తెలియాలి, మేము చెప్పేమాట వినరు." అంది.

అనూరాధకు గుడికి వెళ్ళడం ఇష్టం లేకున్నా, భర్తతో వెళ్ళడం కోసం ఇష్టపడింది. లోపల భర్తపై అనురాగం ఉన్నా పైకి మాత్రం స్వాతిశయంతో ప్రవర్తిస్తూంది. శాంతమ్మ కోడలి చేతికి కొబ్బరికాయ. పూవులు. పండ్లు పెట్టిన సంచీని ఇచ్చింది.

దేవాలయం పట్టణానికి కొద్ది దూరంలో ఉంది. ఆలయం చేరుకున్నారు. ఆలయం క్రింద ముందున పుష్కరిణి నీటితో నిండుగా కనిపిస్తున్నది. నవీన్ నీళ్ళతోకాళ్ళను శుభ్రపరచుకున్నాడు. భర్తను చూసి తానూ కాళ్ళను కడుక్కుంది.

సంజ చీకట్లకు దీపాలు వెలుగుతున్నవి. ఒక్కొక్క మెట్టునే దాటుతూ ఇద్దరూ ఆలయంలోనికి స్వామి దర్శనార్థం ప్రవేశిస్తున్నారు. కనకాంబరాలను, మల్లెపూలను మాలలుగా గ్రుచ్చి పిల్లలు కేకలు వేసుకుంటూ అమ్ముకుంటున్నారు. నవీన్ రెండు దండలను కొన్నాడు ఆలయంలోకి ప్రవేశించారు. జనులు ఇరువైపులా స్వామి దర్శనార్థం వేచియున్నారు. గుడిలో తంగ్ తంగ్‌న జయఘంటలు ప్రమోగుతున్నవి అర్చకులు మంత్రాలను పఠిస్తున్నారు. శ్లోకాలను ఎలుగెత్తి చదువుతున్నారు. "జయ జయ" ధ్వానాలు మిన్నుముడుతున్నవి స్వామికి సాష్టాంగ ప్రణామం చేసి. శఠగోపం పుచ్చుకొని తీర్థం కళ్ళకద్దుకొని. ప్రసాదాన్ని పుచ్చుకున్నారు.

దేవాలయంచుట్టూవున్న పూలపొదరిళ్ళు లతాకుంజాలు చిత్తతోభనిచ్చే పొగడచెట్లు తులసీవనం కనులపండుగ చేస్తున్నవి

నవీన్ పూలపొదరిళ్ళ పక్కనవెళ్ళి కూర్చొన్నాడు. అనూరాధకూడ మౌనంగా అతనిప్రక్కనే వెళ్ళికూర్చొంది నవీన్ పరిసర ప్రదేశాలను తిలకిస్తున్నాడు అనూరాధట్రాన్సిస్టర్‌ట్యూన్ చేసింది యమునాతీరము సంధ్యా సమయము ఎవ్వరులేనిట కృష్ణా అని వినిపిస్తున్నది. అవత్తయిన ప్రదేశంనుండి చుట్టూవున్న ప్రదేశాలు కనబడుతున్నవి నగరమంతా దీపకాంతులతో వెలుగుతున్నది. దూరంగా పొగబండి జిప్‌జీప్ మని పొగలుచిమ్ముతూ వెళ్ళిపోతున్నది పెట్టె ఊయలలా ఊగుతున్నది. చెవులు గింగురుమనేటట్లు కూత వేసినై లుపొగు మెలికలుతిరిగి చెట్లను. పుట్లను. కొండలను దాటితనదారిన తానుపోతున్నది

ఆనగర వీధుల్లో ఎత్తయినభవనములు. అందమైన అద్దాలమేడలు; ధగ ధగ కాంతులతో పావులూ యితర భవనములూ కనిపిస్తున్నాయి. బజారు కళకళలాడుతోంది. విద్యుద్దీపాలకాంతి నీటిధారలలో పాపులమీద పడుతున్నది అప్పుడప్పుడు ఆలయంలోని గంటలు "తంగ్ తంగ్"మని వినిపిస్తున్నవి.

నవీన్ ఆదృశ్యాలను ఆలకిస్తూ తన లోకంలో విహరిస్తున్నాడు అనూరాధ నవీన్‌మౌనంగా ఉండటంచూసి తనూ నవీన్‌నుచూస్తూకూర్చొన్నది. పిల్లవాయువులు అనూరాధశరీరాన్ని తాకుతూ పులకింతలు పెడుతున్నాయి. గాలి పెచ్చుతనానికి అతని వెంట్రుకలు నుదుటపై నాట్యం చేస్తున్నాయి.

అనూరాధ అచటూవున్న అందమైన ప్రదేశాలను తిలకిస్తున్నది. పరిసరాలలో ఉన్నపుష్పవనము సువాసనను గుభాళించుచున్నది అప్పుడప్పుడు దేవాలయంలోని భక్తులు "జయజయ" ధ్వనులు వినబడుతున్నాయి. జెన్నెలలో ఆప్రదేశాలు అందంగా కనిపించుచున్నవి. అనూరాధ మనసులో అనేక కోరికలు రెకెత్తిచుచున్నవి.

అనూరాధ భర్తను పలకరించాలనే భావంతో "ఏమండీ" అని ఆతనిభుజాన్ని తట్టింది నవీన్ ఆతని ప్రపంచం నుండి తేరుకొని రాధను గమనించక "ఓ" చాలాసేపయిందిలే వెడదామా" అని పైకి యించూసుకున్నాడు ఏడున్నరకావస్తోంది.

"మీయిష్టం" అని నిర్లప్తంగా అంది

నవీన్ ఓయలు దేరాడానికి లేచాడు. అనూరాధ మౌనంగా అనుసరించక తప్పేదికాదు. ఇరువురూ ఒక్కొక్క మెట్టుదిగుతూ ఆలయంక్రిందికి వచ్చేశారు నవీన్ మ్యాటర్ నస్టార్ట్ చేశాడు, కొద్ది సేపట్లో యిల్లుచేరుకున్నారు,

* * * *

మరుసాడు ఆదివారం కావడంచేత నవీన్ యిట్లోనేవున్నాడు.

సాయంకాల సమయాన మంజుల, నవీన్ ఇంటికి వచ్చింది. మంజుల వెంబడి తనక్లాసు విద్యార్థినులే అయినశ్యామల లత, కూడా వచ్చారు.

గుమ్మం వద్దకువచ్చి లోపలికి చూశారు. సోఫాలో ఆమా రాధ కూర్చుండడం చూసి లోపలికి వచ్చారు.

"లెక్చరల్ నవీన్‌కుమార్ గారున్నారాండీ?" అని అడిగింది. మంజుల అనూరాధనుచూసి

"ఆఉన్నారు. కూర్చోండి ఎవరు మీరు?"

"మేము ఆయని విద్యార్థినులము దయచేసి ఆయన్ను పిలుస్తారూ?" అంది మంజుల నిలబడే

"కూర్చోండి పిలుస్తాను" కొంత ఆశ్చర్యంగా వారివైపుచూసి అందిఅనూరాధ.

"మీరెవరో తెలుసుకోవచ్చునా?"

"నేను వారి భార్యను"

"చాలా సంతోషం మిమ్ముల్ని కలిసినందులకు."

"ఉండండి ఇప్పుడే వారిని పిలుచుకవస్తాను" అంటూరాధ పైకివెళ్ళనవీన్‌ను పిలుచుకు వచ్చింది.

"నమస్తే నవీన్‌గారు" అనివారు ముగ్గురునవీన్‌ను చూసినమస్కరించారు.

"నమస్తే" అంటూ ప్రతినమస్కారం చేశాడు. వారునిలబడి ఉండటం చూసి "కూర్చోండి" అంటూ వారికిసీటును చూపించాడు నవీన్. అనూరాధ సోఫాలోంచి లోపలికి వెళ్ళబోయింది. మంజుల అనూరాధను చూసి "మీరు కూడా కూర్చోండి రండి" అంటూ బలవంత పెట్టింది. అనూరాధ. భర్తపక్కన కూర్చుంది.

"ఎల్లుండి మా అక్కలలిత వివాహం వివాహానికి మిమ్ముల్ని ఆహ్వానించేందుకు వచ్చాము" అంటూమంజుల ఆహ్వానపత్రికను నవీన్‌కు అందించింది. మంజులఅనూరాధ వద్దకెళ్ళి "మీరుకూడా వివాహానికి తప్పకుండా రావాలి." అంటూ అనూరాధకు బొట్టుపెట్టింది.

వాళ్ళ నిరాడంబరం, అందం అనూరాధను కొంచం ఆలోచింపచేశాయి.

వీళ్ళ సంభాషణ విని లోపలినుండి లక్ష్మికూడా సోఫాలోకి వచ్చింది.

"రా అత్తయ్య వీరునా విద్యార్థులు వాళ్ళ అక్కయ్య వివాహమాట చేప్పేందుకు వచ్చారు" అంటూవారిని చూపించాడు నవీన్

మంజుల. లక్ష్మివద్దకుపోయి బొట్టుపెట్టి "మీరు కూరండి" అంది

"సస్తామండీ ఇంకా చాలాచోట్లకు వెళ్ళాలి" అంటూలేచారు ముగ్గురు.

"కూర్చోండి టీతీసుకొని వెళ్ళుదురుగాని అంటూ లక్ష్మిలోపలికి పోలోయింది.

"క్షమించండి ఏమీ అనుకోవద్దు మళ్ళా వీలుఅయినప్పుడొస్తాం వెళ్ళాలి అంది మంజుల. వారుముగ్గురు లేచారు

నవీన్ ఏమీఅనలేక పోయాడు. "నమస్కారమండీ వివాహానికి తప్పకుండా రావాలి మీ భార్యను కూడాతీసుకు రావాలి" అంటిమంజుల

ప్రవీన్ కుర్చీలోంచి లేచి బాత్‌రూమ్‌లోకి వెళ్ళిముఖం కడుక్కొని, పైకెళ్ళి బట్టలను మార్చుకొని బయటకు వెళుతున్నాడ అనూరాధభర్తబయటకు వెళ్ళుతూండటం చూసి "టిఫిన్ చేసి వెళ్ళండి అయిపుండవచ్చు. అప్పుడేతెస్తా" అంటూ లోపలికి వెళ్ళింది. నవీన్‌కుమార్ భార్యమాటను కాదనలేక లోపలికి వచ్చాడు.

నవీన్‌కుమార్ టిఫిన్ చేసి టీతాగి బయటకు వెళ్ళిపోయాడు.

అనూరాధ లక్ష్మి సోఫాలో నేకూర్చున్నారు బయటినుంచిహరన్ వినిపించింది రామారావు వచ్చారు

"ఏమిటి తల్లి. కూతుళ్ళు మౌనంగా కూర్చున్నారు?" అని అడిగాడు రామారావు కుర్చీలో కూర్చొంటూ

"నేనెదుకుమౌనంగా కూర్చున్నాను మీ కూతురే అన్తమానమూ ఆపైన ఒంటరిగా కూర్చొని ఏమిటాలోచిస్తూంటాదోమో? మీరే అడగండి" లక్ష్మి. భర్తను చూసి అంది

రామారావు, అనూరాధమౌనంగా ఉండటం చూచి "ఏమిటమ్మా అలావున్నావు? ఏమిటాలోచిస్తున్నావ్? అంటూ అడిగారు.

"ఏమీలేదు నాన్నా" అనినిర్లిప్తంగా జవాబిచ్చింది.

"ఏమిటో నీజాధ వాకర్థం కావడం లేదు. ఎప్పుడు ఆలోచిస్తూనే కూర్చొంటావు, చిన్న ప్పుడు ఎంత ఉత్సాహంగా కిలకిల నవ్వుకుంటూ ఆడుకొనే దానివి; ఇప్పుడిలాతయారయ్యావేమే? ఎమిటో చెప్పవు." అంటూ లక్ష్మి. కూతురిని గమనించి ఆమెజాధను వెల్లగ్రక్కుకుంది భర్త ఎదుట. అనూరాధ క్రిందికి వేసుకొన్న ముఖాన్ని తలి మాటలతో కూడ పైకెత్తనే లేదు

మళ్ళీతల్లి చూసి "ఏమిటా పిచ్చి నీవు ఉలకవూ పలకవూ అన్తమానం మౌనంగా ఉంటావు" అంటూ మందలించింది కూతురిని

"నాకేమయిందమ్మా అలాఅంటావు నేను బాగానే వున్నాగా?" అంటూ అనూరాధ పైదారి పట్టింది.

కూతురి ప్రవర్తన చూసి లక్ష్మి. రామారావులు ఒకరిముఖం ఒకరు చూసుకున్నారు.

* * * *

భర్త ఏమీమాట్లాడక పోవడం చూసి భార్య ఏమీ మాట్లాడకపోవడం. భార్య మాట్లాడకపోవడం చూసి భర్త మాట్లాడక పోవడమూ, మౌనంగా ఉండటం అవసరం వచ్చినప్పుడు నిర్లిప్తంగా మాట్లాడుతోవడం జరుగుతుంది ఇరువురి మధ్య.

నవీన్‌కుమార్ ఇంటికి చేరుకోగానే ఏడయింది. గబగబా బూట్లు విప్పి పైకెళ్ళాడు. అనూరాధ పడుకొని పుస్తకం చదువుకుంటూంది.

"ఇవాళ మంజుల వాళ్ళక్కయ్య పెళ్ళి వెళ్ళాలి రెడీగా" అంటూ చెప్పాడు నవీన్.

"వెళ్ళక తప్పదా?"

"అంటే ఏమిటి నీమాటలకర్థం? ఆ అమ్మాయి" అంతగా చెప్పింది రమ్మని మనము పోకపోవడమా?" అంటూ కోపంగా అన్నాడు.

భర్త ప్రశ్నలకు జవాబివ్వక అయితే మీయిష్టం" అని క్రిందికి నడిచింది.

నవీన్‌కుమార్ రెడీ అయి అనూరాధ కొరకు కూర్చున్నాడు. పేపరును పట్టుకొని.

అనూరాధ అలంకరణ పూర్తిచేయక వచ్చింది. గులాబీ చెరిలిన్ చీర, అదే రంగు జాకెట్టు, మెడలో నాలుగైదు, బంగారు హారాలు. చేతికి గడియారం. చేతిలో పర్స్ పట్టుకొన్నది పెదవులకు లిప్ స్టిక్ పెట్టుకున్న నవీన్‌కుమార్ చేసేదిలేక క్రిందికి నడిచాడు. ఆరోజు కూడా అచీరకట్టుకున్నందుకు.

"అమ్మా మేము పెళ్ళికి వెడుతున్నాం" అని నవీన్. శాంతమ్మకు చెప్పాడు.

"అంతోదరగా రండి" అంది లక్ష్మి.

"అలాగే" అంటూ నవీన్ నడిచాడు బయటకు

వెళ్ళివారింటికి చేరుకునే టప్పటికి ఏడున్నర అయింది. విద్యుద్దీపాల కాంతితో. ఆధునికాలంకారాలతో పెళ్లి వారిల్లు కళకళలాడుతుంది.

మంజుల గుమ్మంవద్ద పుండటం మూలాన నవీన్‌నూ. అనూరాధను చూసి వారిదగ్గరకొచ్చి "నమస్తే" అంటూ ఇరువురికి నమస్కరించి" రండి లోపలికి" అంటూ మంజుల వారిని లోపలికి తీసుకు వెళ్ళింది.

"ఇంకా మగపెళ్ళివారు రాలేదా?" అంటూ ప్రశ్నించాడు నవీన్.

"పెళ్ళి ఎనిమిదన్నరకు గదండి ఇంకాసేపటిలో వస్తూండవచ్చు" అంది లోపలికి దారితీస్తూ క్రింద పెళ్లికి విచ్చేసిన బంధువులుమాటల్లో పడ్డారుమంజుల వారినిదాటాపైకితీసుకవచ్చింది. దేరాలు వేశారు చుట్టూ. దాటాపై పూలమొక్కలుండటం వల్ల సువాసనను చుట్టూ విదజలుతున్నాయి. పైన కొద్దిమంది ఆడవాళ్ళు వారిలో వారు సంభాషించుకుంటున్నారు. వారికి కొద్దిదూరంలో నే మంజుల. నవీన్ అనూరాధలు ఒకపైపు కూర్చున్నారు. మంజుల. నవీన్‌లు మాట్లాడు కుంటున్నారు. మంజుల నవీన్‌లు నవ్వుకుంటూ సంభాషించుకుంటున్నారు. అనూరాధ చూపులు మంజులపై పడ్డాయి సన్నని ముదు శరీరం. కోలమొహం. చల్లని చూపులు పొంపు సొంపులతో ఆమెఅందంగా కనబడుతుంది. ఆ కోలమొహంపైన ఆతిచ్చిదిద్దిన బొట్టు ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తోంది కళకళ లాడుతోంది వారిద్దరు మాట్లాడు కోవడమే తప్ప తన వంక ఏమీ చూడటం లేదని. మాట్లాడటం లేదని అనూరాధకు మంజులపై ఆగ్రహం. ఈర్ష్యా జనించాయి అనూరాధకు ఆగ్రహం ఈర్ష్యా హెచ్చి ఆలోచించటానికి వీలులేక పోయింది అనూరాధకు నవీన్, మంజులలు ఇలా మాటాడు కోంటూండం చూసి ఆమెకు అనేక సందేహాలు కలుగసాగాయి తన భర్తను ఆమె ఆకర్షించుకొని వాటకు మాడుతోంది అనుకోసాగింది అనూరాధ మదిలో.

"నీవు కూడా మంజుల నిభర్తను నీ వైపు ఆకర్షించుకోలేవా?" అని అనూరాధ హృదయంలో ప్రశ్న కలిగింది

అనూరాధఆలోచనాసముద్రములో పడింది.

ఒయట మగపెళ్ళివారు వచ్చారు అందరూ క్రిందికి కల్యాణ వేదిక పద్దకు వెళుతున్నారు. నవీన్. మంజులలు సంభాషణను చాలించి క్రిందికి వెళ్ళ దానికి లేచారు. మంజుల. అనూరాధను చూసి "అనూరాధగారు" అని పిలుపట్టడలో అనూరాధ ఆలోచనా సాగరం నుంచి బయట పడింది. మంజుల మాటలువిని తానూ లేచింది. విడిది అంతా మగపెళ్ళి వారి ఆడపెళ్ళి వారి బంధువులతోకిటకిటలాడుతో దివివాహాం శుభంగాజరిగింది. బంధు మిత్రులందరూ నూతన వధూవరుల నాశీర్వదించారు.

నవీన్. అనూరాధలు ఇంటికి చేరుకున్నారు. దారిలో రాధ ఆలోచించసాగింది.

* * * *

మరునాడు ఉదయాన భర్తకంటె తనేముందుగా లేచి కాలకృత్యాలను ముగించి స్నానంచేసింది. అప్పటికే శాంతమ్మ లేచింది

కోడలిని చూసి ఆశ్చర్య పోయి

"ఏమే అనూ ఇవాళ యింత తొందరగా లేచి స్నానం చేశావు?"

"ఏమీ లేదత్తా" అంటూ తప్పుకుంది. తెల్లని వస్త్రములు కట్టుకొని. బొట్టు పెట్టుకొని జుట్టు విరబోసుకుంది. పెరటిలో కెళ్లి మల్లెపూలను కోసుకొని, పూజాగదిలోకి వెళ్లింది.

పూజ ముగించుకొని పైకి వెళ్ళి భర్తను చూసి "ఏమండీ" అంటూ దువ్వటిని తొలగించి తట్టింది.

నవీన్ లేచి, అనూరాధను ఆమె చేతిలోఉన్న ప్రసాదంపళ్లెమును. చూసి ఆశ్చర్య పోయాడు. అనూరాధ తెల్లని దుస్తుల్లో. విరబోసుకున్న జుట్టుతో ఆ తీర్చిదిద్దిన ఎర్రనిబొట్టుతో కళకళలాడుతోండి నూతన కాంతి తేజస్సుప్రవేశించినట్టుంది. ఆమె కాంతితో ఇంటికి నూత్న కాంతిపచ్చినలా ఇల్లు వెలుగుతూంది భర్త తనవైపు చూడడంతో సిగ్గుపడి ఎమి చెప్పాలో తోచక "ప్రసాదం తీసుకోండి" అంటూ ఆమె పట్టుకున్న పళ్లెంలో నుండి ప్రసాదాన్ని ఇవ్వబోయింది.

నవీన్ ఆమెను చూస్తున్న వాడల్లా ఆదివిని నేను ముఖం కడుగలేదు. అని బదులు చెప్పాడు. నవీన్‌కుమార్ బాత్‌రూమ్‌లో కెళ్ళి పళ్ళుతోముకుంటున్నా ఆ అనూరాధ గూర్చే ఆలోచన రాసాగింది. ఏమీటీమార్పు? కలా? నిజమా? అనూరాధలో ఇంతటి మార్పు రావడానికి కారణమేమిటి? అని ప్రశ్నలు పుట్టాయి

నవీన్‌కుమార్ స్నానాదులు ముగించుకొనిపైకొచ్చాడు.అనూరాధ, ప్యాంటు, షర్టు పట్టుకొని "ఇవాళ నేను చెప్పిన బట్టలు వేసుకోవాలి" అంటూ. అందించింది. అనూరాధ క్రింది వెళ్ళి తాను స్వయంగా తయారు చేసిన వంటకాలు స్వయంగా వడ్డించ సాగింది. నవీన్ భోజనం ముగించుకొని వెళ్లే సమయాన భర్తకు టిఫిన్ అందించి "వెళ్ళిరండి సాయంకాలం త్వరగా వస్తారుగా" "అలాగే" మౌనంగా నవీన్ అన్నాడు. ఆనాటి అనూరాధ ప్రవర్తన వింతగా తోచిందతనికి.

అనూరాధలోని మార్పుకు అత్త తల్లి, తండ్రి అతా ఆశ్చర్యపోయి ఏమీ అడగలేక పోయారు.

రాత్రి భోజనాలు ముగిశాయి.

నవీన్‌కుమార్ ఆమెలోని మార్పును తెలుసుకొని ఆ మెను అనురాగంతో దరికి చేర్చుకున్నాడు.

"అనూ నీలో యీ మార్పు ఎవరు తెచ్చారు?" అని అడిగాడు. అనూరాధ సిగ్గుపెంది మౌనం వహించి భర్తహృదయంలో తలదాచుకుంది. భర్త ప్రేమరాగాలకు అనూరాధ వర్షస్సులో సహస్ర దీపకాంతి వెలుగు వెలిగింది.

రాలుబడిని పెంచే మేలురకం విత్తనాలు

ఈ సంవత్సరం సోవియట్ సమిష్టి వ్యవసాయ క్షేత్రాలూ. ప్రభుత్వ క్షేత్రాలూనుంచి పంటలను పండించాయి. దానిమూలంగా ప్రభుత్వ ధాన్యసేవరణ పథకం అనుకున్నదానికంటె ముందుగానే పూర్తి అయింది. ఈ సంవత్సరం వ్యవసాయంలో ఇంత మంచి ఫలితాలు రావటానికి, ప్రత్యేకించి మేలురకం విత్తనాలను ఎన్నిక చేయడమే చాలవరకు కారణమనిచెప్పవచ్చు. గత పదేళ్ళలోనూ సోవియట్ వ్యవసాయ నిపుణులు. జీవోత్పత్తి శాస్త్రజ్ఞుల. జీవరసాయన శాస్త్రజ్ఞుల శరీర శాస్త్రజ్ఞుల సహకారంతో 600 రకాలకు పైగా కొత్త ధాన్యధాన్యాలను. పారిశ్రామిక పంటలకు ఉపయోగించే విత్తులను చమురు గింజలను కూరగాయలను. పండ్లను రూపొందించారు.

కొత్తరకం గోధుమలు

"బెజోస్తయా!" అనే రకపు గోధుమ యీ సంవత్సరం కూబన్ మండలంలో వరుసగా పదిరోజులు కురిసిన వర్షానికీ. మంచు తుపానుకీ తట్టుకుని నిలబడింది ఎకడ మీ మియన్ పాపెల్ లుక్యనెంకో అనే శాస్త్రజ్ఞుడు ఈరకంగోధుమ విత్తనాన్నికని పెట్టాడు. అది సోవియట్ యూనియన్‌లోనేగాక ఇతర దేశాలలోకూడా పేరు సంపాదించింది. అన్ని రకాల అవాంతరాలకూ తట్టుకోగల్గిన ఒక "మొదటిరకం" గోధుమ అది. అంతేగాక హెక్టారుకు పంటన్నుల చొప్పున పండింది. అంటే ఇతర రకాల గోధుమల అంటే హెక్టారుకు 1 లేక 1.3 టన్నుల ఎక్కువగా పండిందన్నమాట. ఈ సంవత్సరం ఈ "బెజోస్తయా-1" గోధుమ 60 లక్షల హెక్టార్లలో సాగుచేయబడింది.

పైశాస్త్రజ్ఞుడుడే. "రన్యాయా- 12 లుత్సెనెస్క్-81 "లుత్సెనెస్క్-82" అనే మరొక మూడు మేలురకం గోధుమ విత్తులను కూడా కనిపెట్టాడు ఇవి "బెజోస్తయా-1" రకం గోధుమకంటె 10-15 శాతం ఎక్కువ పంట నిస్తాయని ఆయన అంటున్నాడు.

అంతేగాక. ఎకడమీషియన్ వాసిలి లెరెమ్స్కో అనేమరొక శాస్త్రజ్ఞుడు వేసవి కాలంలో పండే గోధుమలను శీతకాలంలో సాగుచేయడంద్వారా వాటిఅనువంశిక లక్షణాలను మార్చివేయడానికి ప్రయత్నిస్తున్నాడు. అయన ఆవిధంగా రూపొందించిన "మిరోనోవస్కయా-808" రకం గోధుమలు మంచిపంట పండుతున్నాయి. హెక్టారుకు 4-5 టన్నుల చొప్పున. అంటేగాక పంట మీద హెక్టారుకు